https://vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది..
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
పేజీలు : 12
గురువారం అక్టోబర్ 05-2023
https://vijayamdaily.com



# తుమ్మల దమ్ముంటే నా మీద పోటీ చేయ్

- నీకు నా ఓపెన్ ఛాలెంజ్..చూసుకుందాం
- నా ప్రజలని బిక్షగాళ్లు అంటావా.. నోరు జాగ్రత్త..
- తుమ్మలకు సవాల్ చేసిన ఎమ్మెల్యే కందాళ
- కూసుమంచిలో తుమ్మల వ్యాఖ్యలపై కౌంటర్ చేసిన ఎమ్మెల్యే కందాళ

(కూసుమంచి-విజయంన్యూస్)

తుమ్మల నీకు దమ్ముంటే నా మీద పోటీ చేయ్ .. నువ్వా..?నేనా..? చూసుకుందాం..? నీకు నిజంగా ధైర్యం ఉంటే, నీ నలభై ఏండ్ల రాజకీయ జీవితానికి విలువ ఉంటే ? రా.... ఓపెన్ చాలెంజ్ చేస్తున్నా.. నీ అధిష్టానాన్ని అడుక్కొని రా.. పాలేరు లో నా మీద పోటీ చెయ్యి ? అంటూ పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.

4లో..

## మీమ్మల్ని బిచ్చగాళ్లను చేయలేను...

- పదిమందికి దానం చేసేస్థాయికి ఎదగాలనేదే నాలక్ష్యం
- కాంట్రాక్టర్లను పీడించే సంస్కృతి నాది కాదు
- అధికారాన్ని స్వార్థం కోసం వాడుకుంటున్నారు
- మండిపడిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

4లో..



## తెలంగాణలోనే అభివృద్ది

# గుమ్మంగా ఖమ్మం

అస్థవ్యస్తంగా ఉన్న నగరాన్ని అద్భుతంగా తీర్చిదిద్దా

6లో..

ఖమ్మంలో రూ. 1.77 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ది పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

ఖమ్మం, అక్టోబర్ 4(విజయంన్యూస్):
నగరంలోని పలు డివిజన్ లలో రూ. 1.77 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ బుధవారం ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా 25వ డివిజన్ రిక్కా బజార్, గాంధీ పార్క్ వద్ద ఎల్ఆర్ఎస్ నిధులు రూ.18లక్షలుతో సిసి



## పార్టీ గెలుపు నాకు ముఖ్యం

- గోదావరి నీళ్లు తీసుకరావడమే నా లక్ష్యం
- గోదావరి నీళ్లతో మీ అందరి కాళ్లు కడుగుతా
- మీరు బిచ్చగాళ్లు కాదు.. ధానం చేసే అన్నదాతలు
- కాంట్రాక్టర్లను పీడించే సంస్కృతి నాది కాదు
- సంచలన వ్యాఖ్యలు చేసిన తుమ్మల నాగేశ్వరరావు
- మునిగేపల్లిలో బీఆర్ఎస్ నుంచి భారీగా చేరికలు

2లో..

# పార్టీ గెలుపు నాకు ముఖ్యం



(కూసుమంచి-విజయంన్యూస్)

ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం తన చాయశక్తుల కృషి చేస్తానని, పార్టీ గెలుపే నాకు ముఖ్యమని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. పాలేరు నియోజకవర్గంలో మరోసారి కాంగ్రెస్ జెండా ఎగరేసేందుకు కాంగ్రెస్ కార్యకర్తలందరు సైనికులు కావాలని, రాబోయే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. పాలేరు నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కూసుమంచి మండలంలోని మునిగేపల్లి గ్రామంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. దాన ధర్మాలతో ప్రజలను బిచ్చగాళ్ల లాగా నేను చూడలేను, ప్రజలే పదిమందికి దానం చేసే పరిస్థితికి మనం తేవాలన్నారు. ఎక్కడో బార్ షాపుల దగ్గర, కాంట్రాక్టర్లను పీడించే సంస్కృతి నాది కాదని అన్నారు. ఎప్పుడు ఎవరు చస్తారా అని చూసే రకాన్ని నేను కాదని ఆరోపించారు. ఉన్నదే మాట్లాడతానని, లేని వాటి కోసం ఆరాటపడబోనని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ మంత్రివర్గంలో చిన్నవయస్సులోనే మంత్రిగా పనిచేసే అవకాశం వచ్చిందని, అప్పటి నుంచి మొన్నటి వరకు కూడా ప్రజల శ్రేయస్సు కోరకే పనిచేశానని, ఏనాడు కూడా నా వ్యక్తిగత స్వార్థం కోసం పనిచేయలేదని అన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి, ప్రజలు అడగకుండానే ఆ పనులను పూర్తి చేసే వారే నిజమైన నాయకుడవుతారని అన్నారు. అక్కడిక్కడ వసూళు చేసి పైసలిస్తూ బిచ్చగాళ్లను చేయలేనని, ప్రజలను మెప్పించి మెప్పు పొందాలనే, అభివద్ధి పనులను పూర్తి చేసి ప్రజల సంతోషాన్ని చూస్తానని అన్నారు. నేను మంత్రిగా పనిచేస్తున్న సమయంలో పాలేరు నియోజకవర్గం అత్యంత కరువు పీడిత ప్రాంతంగా ఉండేదని, ఆ పేరు మార్చేందుకు చాలా కష్టపడ్డానని, అనేక పథకాలను అమలు చేశానని అన్నారు. అయినప్పటికి ఫలితం లేకపోవడంతో తెలంగాణ ప్రభుత్వంలో భక్తరామదాసు ప్రాజెక్టును రూపకల్పన చేశానని, తద్వారా పాలేరు నియోజకవర్గ రూపురేఖలే మారిపోయాయి అని అన్నారు. నేను గతంలోనే చెప్పాను, మీ ముఖాలు, మీ ఊరు, మీ రోడ్లు ఫోటోలు తీసుకొని పెట్టుకోమన్నాను, ఆ తరువాత మీ జీవితాలను, మీ ఊళ్లను బేరీజు వేసుకోవాలని కోరారు. అట్టడుగులో ఉన్న పాలేరు నియోజకవర్గాన్ని మూడేళ్లలో అభివద్ధి నియోజకవర్గంగా మార్చానని, అయినప్పటికి పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పై ప్రేమతో నన్ను ఓడించారని అన్నారు. ఎక్కడ పొరపాటు జరిగిందో మీరే తెలుసుకోవాలని సూచించారు. నా లక్ష్యం, నా ఆశయం ఒక్కటేనని, గోదావరి జలాలను పాలేరు కు తీసుకరావడం, గోదావరి నీళ్లతో మీ అందరి కాళ్లు కడగటమే నా లక్ష్యమన్నారు. గోదావరి నీళ్లు వచ్చే వరకు నేను రాజకీయాల్లో ఉంటానని అన్నారు. రాహుల్, సోనియా ఆకాంక్షల కోసమే మనమంతా పని చేయాలి సూచించారు. ప్రజలు వాళ్ళ కాళ్ళ మీద వాళ్ళు నిలబడేలా ఎడగాలనేది నా కోరిక అని అన్నారు. పార్టీలోకి వచ్చిన తరువాత అందరూ మనవాళ్లే అనుకుని పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేస్తానని అన్నారు. కొందరు అధికారాన్ని వాళ్ళ స్వార్థం కోసం, అధికార యంత్రాంగన్నీ వాడుకొంటున్నారని, అటువంటి వారికి తిలోదకాలు ఇచ్చేటందుకి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. అహంకారం తో చేసే పనులకు కాంగ్రెస్ పార్టీ అడ్డుకట్ట వేస్తుందన్నారు. ఐదు సంవత్సరాలు పదవిలో ఉండి ప్రజలను పీడించుకు తిన్నారని ఆరోపించారు. కార్యకర్తల కు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెల్చి చెప్పారు. నియోజకవర్గం అంతా కష్టపడి పనిచేసి మళ్లీ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. జిల్లా నాయకత్వం నుండి దేశ నాయకత్వం వరకు నన్ను కాంగ్రెస్ లోకి ఆహ్వానించారని, నా రాజకీయ, వ్యక్తిగత జీవితం జిల్లా ప్రజలందరికీ తెలుసన్నారు. కేవలం అభివృద్ధి కోసమే నా రాజకీయాలు తప్ప, నా స్వలాభం ఎక్కడా ఉండదన్నారు. పదవులు ఎవ్వరికీ శాశ్వతం కాదన్నారు. పదవులలో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే మనకు పుట్టగతులు ఉండవనే విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ ఈ ప్రాంత అభివృద్ధిని



కోరుకుంటుందన్నారు. తెలంగాణ ప్రాంతం ఎవడి జాగీరు కాదన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలు ప్రజలలో విస్తృతంగా వెళ్తున్నాయని తెలిపారు. నా రాజకీయ జీవితం మొత్తం జిల్లా అభివృద్ధికి అంకితమిస్తాను... ప్రజల కళ్ళలో ఆనందం కోసమే నేను పని చేస్తానని హామినిచ్చారు. ఈ జిల్లా నే కాదు రాష్ట్ర వ్యాప్తంగా నా శక్తీ మేరకు పని చేస్తానని, కచ్చితంగా కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేస్తానని హామినిచ్చారు.

అన్నారు.

## తుంగలాంటిది కాంగ్రెస్ : జిల్లా అధ్యక్షుడు పువ్వాళ

కాంగ్రెస్ పార్టీ తుంగపూసలాంటిదని, అప్పుడప్పుడు వరదలోచ్చినప్పుడు కిందికి వంగినప్పటికి తిరిగి లేచి నిలబడి సవాల్ చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ అన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి తుమ్మల నాగేశ్వరరావు రావడం సంతోషకరంగా ఉందన్నారు. ఆయన రాకతో పార్టీకి మరింత బలం చేకూరిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అందించే ఆరు గ్యారంటీ కార్డులను ప్రజల్లో తీసుకెళ్లాలని సూచించారు. పాలేరు సీటుతో పాటు పదికి పది స్థానాలను గెలిపించడం ఖాయమన్నారు.

## టిక్కెట్ ఎవరికి వచ్చిన గెలిచేది మనమే: రాయల నాగేశ్వరరావు

పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎవరికి టిక్కెట్ ఇచ్చిన గెలిచేది మనమేని పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు ధీమా వ్యక్తం చేశారు. పాలేరు నియోజకవర్గమంటేనే కాంగ్రెస్ కంచుకోట అని, ఎవరో పైసలు పంచుతున్నారని ప్రజలు కాంగ్రెస్ పార్టీని వీడరని బెదిరింపులకు కొందరు లొంగిపోయి పార్టీలో చేరతారేమో కానీ.. ఎన్నికల సమయానికి కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ వైపే చూస్తారని అన్నారు. 10ఏళ్ల పాటు కాంగ్రెస్ పార్టీ కోసం, కార్యకర్తల కోసం పనిచేశామని, అందర్ని కలుపుకుని పనిచేసేందుకు మేమంతా సిద్దంగా ఉన్నామని తెలిపారు. ఎన్నికల సమయంలో అందరం కలిసి పనిచేయాలని, భారీ మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు.

## గడప గడపకు కాంగ్రెస్‌లో తుమ్మల

గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా కూసుమంచి మండలంలోని మునిగేపల్లి, కేశ్వాపురం, ఖమ్మం రూరల్ మండలంలోని తల్లంపాడు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. మునిగేపల్లి గ్రామానికి చెరుకున్న తుమ్మలకు పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.



అక్కడ అంజనేయ స్వామి దేవాలయంలో పూజలు చేశారు. అనంతరం గడపడగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని ప్రారంభించి,ప్రజలందరికి 6 గ్యారంటీ కార్డులను పంపిణి చేశారు. కాంగ్రెస్ కు ఓటు వేయాలని, కచ్చితంగా మీకు అండగా ఉంటామని హామినిచ్చారు. అలాగే కేశ్వాపురం, తల్లంపాడులో కూడా ఇంటింట కార్యక్రమాన్ని చేపట్టారు.

## భారీగా చేరికలు

మునిగేపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. గ్రామ నాయకుడు జొన్నలగడ్డ రవికుమార్ తో పాటు రామా శ్రీనివాస్, రామా భద్రయ్య, మాజీ ఎంపీటీసీతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు సుమారు 100 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరగా, తుమ్మల నాగేశ్వరరావు, పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాయల నాగేశ్వరరావు కండువ కప్పి స్వాగతం పలికారు.

ఖాళీల వివరాలు :
ఖమ్మం: స్టాఫ్ రిపోర్టర్, ఖమ్మం ఆర్‌సి ఇన్‌చార్జ్, ఖమ్మం నగరం,కార్పో రేషన్, క్రైమ్, ఎడ్యుకేషన్.
పాలేరు: నేలకొండపల్లి, ఖమ్మం రూరల్.
మధిర: ముదిగొండ, బోనకల్, చింతకాని, మధిర టౌన్, మధిర ఆర్‌సి ఇన్‌చార్జ్.
సత్తుపల్లి: సత్తుపల్లి ఆర్‌సి ఇన్‌చార్జ్. సత్తుపల్లి టౌన్, ఎడ్యుకేషన్ పెనుబల్లి, వేంసూర్, కల్లూర్,
వైరా: వైరా ఆర్‌సి ఇన్‌చార్జ్. వైరా టౌన్,సుజాత నగర్, కొణిజర్ల, కారేపల్లి.
విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు , నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తి గల వారు సంప్రదించగలరు.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

# ఐక్య కార్యాచరణతోనే జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధన

**సీపీఐ (ఎం) ఆధ్వర్యంలోని రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు**
**రాజకీయ పక్షాలు, జర్నలిస్టు సంఘాలు, జర్నలిస్టుల హాజరు**
**జర్నలిస్టులకు ఉచితంగా లేదంటే అతి స్వల్ప ధరకు ప్లాట్లు ఇవ్వాలి**
**ప్రభుత్వం, కలెక్టర్ స్పదించకపోతే కలెక్టరేట్ ముట్టడి**

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**




ఐక్య కార్యాచరణతో జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు సాధించుకుందామని జర్నలిస్టు సంఘాలు, వివిధ రాజకీయ పక్షాల నేతలు, జర్నలిస్టులు పిలుపునిచ్చారు. ప్రభుత్వం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో చిత్తశుద్ధి చూపాలని కోరారు. జర్నలిస్టుల కోసం ఖమ్మంలో కేటాయించిన 23 ఎకరాల స్థలానికి అధిక ధర నిర్ణయిస్తూ జారీచేసిన జీవోను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఉచితంగా లేదంటే అతి స్వల్ప ధరకు ప్లాట్లు ఇవ్వాలని కోరారు. దీనికున్న అవరోధాలను జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, కలెక్టర్ విపి గౌతమ్ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలన్నారు. లేదంటే అఖిలపక్షాలు, జర్నలిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడికి పిలుపునిస్తామని హెచ్చరించారు. సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అధ్యక్షతన ఖమ్మంలోని సుందరయ్య భవనంలో బుధవారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ పార్టీలు, జర్నలిస్ట్ సంఘాల నేతలు, జర్నలిస్టులు మాట్లాడారు. ఎన్నికల నోటిఫికేషన్ కు సమయం ఆసన్నం అవుతున్న దృష్ట్యా దాదాపు 20 ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యకు పరిష్కారం చూపాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఖమ్మంలో జనవరిలో నిర్వహించిన బీఆర్ఎస్ ఆవిర్భావ సభలో ఏకైక హామీగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రకటించారన్నారు. ఈ మేరకు తొలుత ఐదు, ఆ తర్వాత 23 ఎకరాలకు పైగా కేటాయించినా... పది నెలలు అవుతున్నా జర్నలిస్టులకు అందుబాటులోకి రాకపోవడాన్ని తప్పుబట్టారు. జర్నలిస్టులకు ఉచితంగా స్థలాలు ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం దానికి భిన్నంగా జీవో 591 విడుదల చేసి, రూ. కోట్లు చెల్లించాలనడం తగదన్నారు. జర్నలిస్టులకు ఉచితంగా లేదంటే అతి స్వల్ప ధరకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి.. లేనిపక్షంలో జర్నలిస్టు యూనియన్లు, రాజకీయ పక్షాలతో కలిసి సంఘటితంగా జిల్లా కలెక్టరేట్ ను ముట్టడిస్తామని నున్నా హెచ్చరించారు. జీవో మార్చాలి, లేదంటే రిజిస్ట్రేషన్ వ్యాల్యూ ను బేస్ చేసుకుని కనీస ధరకు జర్నలిస్టులకు ప్లాట్లు ఇవ్వాలని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావీద్ పిలుపునిచ్చారు. రూ. కోట్ల విలువ కడితే అంత మొత్తాన్ని సామాన్య జర్నలిస్టులు ఎక్కడి నుంచి తెచ్చి చెల్లిస్తారని సిపిఐ (ఎంఎల్) ప్రజా పంథా జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై నిరంతరం వార్తలు రాసే జర్నలిస్టులు గూడు కోసం అడుక్కోవడం బాధాకరమని సిపిఐ జిల్లా నాయకులు శివరామకృష్ణ పేర్కొన్నారు. ప్రభుత్వం, కలెక్టర్ పైన ఒత్తిడి తెచ్చి ఇళ్ల స్థలాలను సాధించాలని పిలుపునిచ్చారు. ఇళ్ల స్థలాలు ఇచ్చి, జర్నలిస్టుల కాలనీలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామన్న సీఎం కేసీఆర్ ఆ మాటే మరిచారని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రామనారాయణ అన్నారు. రాష్ట్రంలో 25 వేల మంది జర్నలిస్టులు ఉంటే వారిలో 20వేల మంది వరకు ఇళ్ల స్థలాలు రానివారు ఉన్నారని తెలిపారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ప్రక్రియను వేగవంతం చేస్తామన్న మంత్రి అజయ్ కుమార్ ఏ మేరకు స్పీడప్ చేశారని టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి ప్రశ్నించారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో విధి విధానాలు, నియమ నిబంధనలపై స్పష్టతనివ్వడంలో మొదటి నుంచి ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అనుసరిస్తుందని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. కనిష్ట స్థానిక ధర ఆధారంగా విశిష్ట అధికారాలతో కలెక్టర్ జర్నలిస్టు ఇళ్ల స్థలాలను కేటాయించే అవకాశం ఉందని కేసీఆర్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వర్లు తెలిపారు. ముందే ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో ఎన్నికల నోటిఫికేషన్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు అవరోధం కాకపోవచ్చని అభిప్రాయపడ్డారు. తెలంగాణ వచ్చిన తొమ్మిదేళ్లలో అన్ని వర్గాలకు వరాలు కురిసినా జర్నలిస్టులపై మాత్రం ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందని సొసైటీ కార్యదర్శి ఖదీర్ పేర్కొన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనకు ఐక్య కార్యాచరణ రూపొందించి ముందుకెళ్లాలని సమావేశం తీర్మానించింది. ఈ సమావేశంలో టిడిపి నాయకులు వడ్డేల్లి విజయ్, సీపీఐ (ఎంఎల్) ఎన్డీ నేతలు గిరి, వివి రావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు దొబ్బల సౌజన్య, సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై విక్రమ్, యర్రా శ్రీకాంత్, కళ్యాణం వెంకటేశ్వరరావు, జర్నలిస్ట్ సంఘాల నేతలు పల్లా కొండల్ రావు, వనం వెంకటేశ్వర్లు, కనకం సైదులు, ఆవుల శ్రీనివాస్, ఉషోదయం శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టులు వెంకట్రావు, మైస పాపారావు, నర్వనేని వెంకట్రావు, శ్రీధర్, తేనె వెంకటేశ్వర్లు, పారుపల్లి కృష్ణారావు, గుద్దేటి రమేష్, సాతుపాటి రామయ్య, నామ పురుషోత్తం, సాగర్, జి. వెంకటేశ్వర్లు, రాంబాబు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆత్మగౌరవం

# 'బతుకమ్మ పండుగ'



- **ప్రతి ఆడబిడ్డకు దసరా కానుకగా 'బతుకమ్మ చీర'**
- **జిల్లా వ్యాప్తంగా 4.27లక్షల చీరలను పంపిణి చేస్తున్నాం**
- **రాష్ట్ర వ్యాప్తంగా 1.02 కోట్ల చీరలు రూ. 354 కోట్లతో చేనేత కార్మికులకు పని కల్పిస్తున్న ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం**
- **దసరా కానుక బతుకమ్మ చీరెలను పంపిణి చేసిన మంత్రి పువ్వాడ**

**ఖమ్మం, అక్టోబర్ 4(విజయంన్యూస్):**



ప్రతి సంవత్సరం బతుకమ్మ కానుకగా రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ చీరల పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఖమ్మం కార్పొరేషన్ లోని 27వ డివిజన్ ప్రకాష్ నగర్ సెయింట్ జోసెఫ్ పాఠశాల, 22వ డివిజన్ చర్చ్ కాంపౌండ్ కమ్యూనిటీ హాల్, ఎన్ఎస్పీ క్యాంప్ లోని డిపిఆర్సీ భవన సమావేశ హాల్ నందు బుధవారం మహిళలకు మంత్రి పువ్వాడ చీరలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 4.27లక్షల చీరలను అన్ని మండల, గ్రామాల్లో ఏర్పాటు చేసిన కేంద్రాలలో పంపిణి చేస్తున్నారని, ఖమ్మం జిల్లా కేంద్రంలోని సెయింట్ జోసెఫ్ పాఠశాలలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించినట్లు తెలిపారు. ప్రభుత్వం అన్ని కులాల పండుగలకు తోఫాలతో పాటు బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నుండి రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంతో పాటు అన్ని రంగాల్లో ప్రగతి సాధిస్తు ముందుకు సాగుతోందని తెలిపారు. 250 డిజైన్లతో రాష్ట్ర వ్యాప్తంగా 1.02 కోట్ల చీరలు రూ. 354 కోట్లతో చేనేత కార్మికులకు పని కల్పిస్తూ ఆయా సంఘాల ఆధ్వర్యంలో చీరల తయారీ చేసి పంపిణి చేస్తున్నారని అన్నారు. జరీతో పాటు వివిధ రంగుల కాంబినేషన్తో 250 డిజైన్లలో ఆకర్షణీయంగా చీరలను తయారు చేయించారని 2017 నుంచి 2022 వరకు 5.81 కోట్ల చీరలను ఆడబిడ్డలకు అందించారన్నారు. విశ్వవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవానికి బతుకమ్మ పండుగ వేడుకలు ప్రతీకగా నిలిచాయని ఆయన అన్నారు. మహిళలు ఎంతో ఉత్సాహంగా జరుపుకునే ఈ పండుగకు ఆడబిడ్డలందరూ కొత్త చీరలు ధరించాలనే ఉద్దేశంతో గడచిన 10



ఏళు ల్లగా ప్రభుత్వం బతుకమ్మ చీరల పంపిణీ పథకాన్ని కొనసాగిస్తున్నారని అవన్నీ నేనే స్వయంగా ప్రతి ఏడాది పంపిణి చేయడం నా అదృష్టంగా భావిస్తున్నా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్మన్ లింగాల కమలరాజ్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభీ, కార్పొరేటర్ లు కర్నాటి కృష్ణ, కమర్తపు మురళీ, గజ్జెల లక్ష్మీ, సరస్వతి రవి నాయక్, పగడాల శ్రీవిద్య నాగరాజు, శీలంశెట్టి రమా వీరభద్రం, గోళ్ళ చంద్రకళ, దొడ్డా నగేష్, డిఆర్డీఓ విద్యాచందన, ఖమ్మం మునిసిపల్ డిప్యూటీ కమీషనర్ మల్లీశ్వరి, ఖమ్మం అర్బన్ తహశీల్దార్ స్వామి, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# 'ఖమ్మం'లో మహిళలదే పై చెయ్యి

**జిల్లా ఓటర్లు 11.96 లక్షల మంది**

**ఓటర్ల లిస్ట్ ను విడుదల చేసిన జిల్లా కలెక్టర్**

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

రేపో మాపో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వెలువడనున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం రాష్ట్ర ఓటర్ల తుది జాబితాను విడుదల చేసింది. తుది జాబితాలో 3,17,17,389 ఓటర్లు ఉన్నారు.. మొత్తం ఓటర్లలో ట్రాన్స్ జెండర్లు 2,557 మంది ఉన్నారు. సర్వీస్ ఓటర్లు 15,338 మంది, ఓవర్సీస్ ఓటర్లు 2,780 మంది ఉన్నట్లు జాబితాలో పేర్కొన్నారు. ఇక 3.17 కోట్లకు పైగా ఉన్న ఓట్లలో మహిళా ఓటర్లు 1,58,43,339 మంది ఉండగా, పురుష ఓటర్లు 1,58,71,493 మంది ఉన్నట్లు ఓటర్ల జాబితా స్పష్టంచేసింది. అంతే కాకుండా అన్ని జిల్లాల ఓటర్ల జాబితాను ఆయా జిల్లా కలెక్టర్లు విడుదల చేశారు. ఖమ్మం జిల్లా ఓటర్ల తుది జాబితాను జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ విడుదల



చేశారు. ఖమ్మం జిల్లాలో మొత్తం 11,96,293 మంది ఓటర్లు ఉన్నట్లుగా తుదిజాబితాను విడుదల చేశారు. అందులో మహిళలు 6,15,807 మంది ఉండగా, 5,80,411 మంది పురుషులు, 75 మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నట్లు కలెక్టర్లు తెలిపారు. మొత్తం ఖమ్మం జిల్లాలో 1439 పోలింగ్ స్టేషన్లు ఉన్నట్లు తెలిపారు. ఖమ్మం, పాలేరు, మధిర, వైరా నియోజకవర్గాల్లో మహిళలు ఎక్కువగా ఉండగా, సత్తుపల్లి నియోజకవర్గంలో పురుషులు ఎక్కువగా ఉన్నారు. అత్యధికంగా ఖమ్మంలో మహిళలు 10వేలకు పైగా పురుషుల కంటే అధికంగా ఉండగా, వైరాలో పురుషులకంటే మహిళలు 4వేలకు పైగా మాత్రమే ఉన్నారు.

**ఖమ్మం నియోజవకర్గంలో**

ఖమ్మం నియోజకవర్గంలో మొత్తం 3,15,726 మంది ఓటర్లు ఉన్నట్లు తుదిజాబితాలో వివరాలను వెల్లడించారు. అందులో 1,64,006 మంది మహిళలు, 1,51,673 మంది పురుషులు, 47 మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారు. అలాగే 341 పోలింగ్ స్టేషన్లు ఉండగా, 110 పోలింగ్ లోకేషన్లు ఉన్నాయి.

**పాలేరులో**

పాలేరు నియోజకవర్గంలో మొత్తం 2,32,606 మంది ఓటర్లు ఉన్నారు. అందులో 1,19,994 మంది మహిళలు, 1,12,607 మంది పురుషులు ఉండగా5 మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారు. ఈ నియోజవర్గంలో మొత్తం 289 పోలింగ్ స్టేషన్లు ఉండగా, 187 పోలింగ్ లోకేషన్లు ఉన్నాయి.

**మధిరలో**

మధిర నియోజకవర్గంలో మొత్తం 2,18,585 మంది ఓటర్లు ఉన్నారు. అందులో 1,12,599 మంది మహిళలు, 1,05,978 మంది పురుషులు ఉండగా 8 మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారు. ఈ నియోజవర్గంలో మొత్తం 268పోలింగ్ స్టేషన్లు ఉండగా, 151పోలింగ్ లోకేషన్లు ఉన్నాయి.

**వైరాలో**

వైరా నియోజకవర్గంలో మొత్తం 1,90,755 మంది ఓటర్లు ఉన్నారు. అందులో 97,563 మంది మహిళలు, 93,185 మంది పురుషులు ఉండగా 7 మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారు. ఈ నియోజవర్గంలో మొత్తం 252 పోలింగ్ స్టేషన్లు ఉండగా, 182 పోలింగ్ లోకేషన్లు ఉన్నాయి.

**సత్తుపల్లిలో**

సత్తుపల్లిలో నియోజకవర్గంలో మొత్తం 2,38,621 మంది ఓటర్లు ఉన్నారు. అందులో 1,21,645 మంది మహిళలు, 1,16,968 మంది పురుషులు ఉండగా8 మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారు. ఈ నియోజవర్గంలో మొత్తం 289 పోలింగ్ స్టేషన్లు ఉండగా, 159పోలింగ్ లోకేషన్లు ఉన్నాయి.



## మండలానికి 10,770 బతుకమ్మ చీరెలు

ఏన్కూరు, అక్టోబర్ 4(విజయం న్యూస్):

ఏన్కూరు మండలానికి 10,770 బతుకమ్మ చీరలు వచ్చాయి. వీటిని మండల రెవెన్యూ కార్యాలయం నుంచి బుధవారం అన్ని గ్రామ పంచాయితీలకు తరలించారు. గురువారం నుంచి ఏన్కూరు తో పాటు అన్ని గ్రామాల్లో బతుకమ్మ చీరలు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. నేడు మండల పరిషత్ కార్యాలయంలో స్పోర్ట్స్ కిట్లతో పాటు బతుకమ్మ చీరలను వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ చేతుల మీదుగా పంపిణీ జరగనుంది. మండలానికి 20 స్పోర్ట్స్ కిట్లు వచ్చాయి. తెలంగాణ ఆడబిడ్డలకు రాష్ట్ర ప్రభుత్వం కానుకగా బతుకమ్మ చీరలను అందిస్తుంది.



## ఇళ్ళ నుంచే మధ్యాహ్న భోజన బాక్సులు

ఏన్కూరు, అక్టోబర్ 4(విజయం న్యూస్):

మధ్యాహ్న భోజన వర్కర్లు సమ్మె చేస్తున్నందంతో పాఠశాలల్లో విద్యార్థులు తమ ఇళ్ల నుంచే మధ్యాహ్న భోజన బాక్సులు తెచ్చుకుంటున్నారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గత కొన్ని రోజుల నుంచి మధ్యాహ్న భోజన వర్కర్లు సమ్మె చేస్తున్న సంగతి తెలిసిందే. ఉద్యోగ భద్రత కల్పించాలని, వేతనాలు పెంచాలని, వంటగ్యాస్ ప్రభుత్వమే ఇవ్వాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరుతూ సమ్మె చేస్తున్నారు. దీంతో విద్యార్థులు గత ఆరు రోజుల నుంచి ఇళ్ల నుంచి మధ్యాహ్న భోజన బాక్సులు తెచ్చుకుంటున్నారు. మధ్యాహ్న భోజన వర్కర్ల డిమాండ్లను త్వరితగతిన పరిష్కరించాలని ఆయా సంఘాలు, పార్టీల నాయకులు కోరుతున్నారు.

# తుమ్మల.. దమ్ముంటే నా మీద పోటీ చేయ్

(మొదటి పేజీ తరువాయి..)

మాజీ మంత్రి తుమ్మలకు సవాల్ చేశారు. కూసుమంచి మండలంలోని మునిగేపల్లి, కేశ్వాపురం గ్రామంలో పర్యటించిన తుమ్మల నాగేశ్వరరావు పలు అసత్యకర వ్యాఖ్యలు చేయగా, వాటికి స్పందించిన పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి బుధవారం సాయంత్రం ఒక ప్రకటన విడుదల చేశారు. తుమ్మలకు ధైర్యముంటే నాపై పోటీ చేయాలని ఓపెన్ ఛాలెంజ్ చేశారు. ఇన్నిరోజులు, నన్ను ఎన్ని మాటలు అన్న మౌనం గా వున్నానని రెచ్చిపోతున్నావంటూ కందాళ ఆగ్రహం వ్యక్తం చేశారు. నువ్వు ఇంతే, నీ నోరు అంతే అని ప్రజలు ఇప్పటికే అనుకుంటున్నారు.. ఎవరినైనా అంటే ఊరుకుందును. కానీ నా ప్రజలని బిక్షగాళ్లు అంటావా.. నోరు జాగ్రత్త.. ఆపద లో వున్న వాళ్ళకి సాయం చేస్తే .. దాన్ని బిక్షం అంటావా.. ?? ఖబర్దార్ అంటూ సవాల్ చేశారు. అవసరం లో వున్న వాళ్ళకి తోడువుంటే .. వాళ్ళని బిక్షగాళ్లు అనడానికి సిగ్గు అనిపించడం లేదా..? అంటూ దుయ్యబట్టారు. నీకు నా ఓపెన్ ఛాలెంజ్ .. దమ్ము ఉంటే.. నా మీద పోటీ చెయ్యి ? .. అప్పుడు చూద్దాం, ఎవరు బిక్షగాళ్లో.. ఎవరు చైతన్యవంతులో ?? అని సవాల్ చేశారు.

# మీమ్మల్ని బిచ్చగాళ్లను చేయలేను

(కూసుమంచి-విజయంన్యూస్)

దాన ధర్మాలతో ప్రజలను బిచ్చగాళ్ల లాగా నేను చూడలేను, ప్రజలే పదిమందికి దానం చేసే పరిస్థితికి తేవాలనేదే నాలక్ష్యమని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. పాలేరు నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కూసుమంచి మండలంలోని మునిగేపల్లి గ్రామంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎక్కడో బార్ షాపుల దగ్గర, కాంట్రాక్టర్లను పీడించే సంస్కృతి నాది కాదని అన్నారు. ఎప్పుడు ఎవరు చస్తారా అని చూసే రకాన్ని నేను కాదని ఆరోపించారు. ఎన్టీఆర్ మంత్రివర్గంలో చిన్నవయస్సులోనే మంత్రిగా పనిచేసే అవకాశం వచ్చిందని, అప్పటి నుంచి మొన్నటి వరకు కూడా ప్రజల శ్రేయస్సు కోరకే పనిచేశానని, ఏనాడు కూడా నా వ్యక్తిగత స్వార్థం కోసం పనిచేయలేదని అన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి, ప్రజలు అడగకుండానే ఆ పనులను పూర్తి చేసే వారే నిజమైన నాయకుడవుతారని అన్నారు. అక్కడిక్కడ వసూళ్లు చేసి పైసలిస్తూ బిచ్చగాళ్లను చేయలేనని, ప్రజలను మెప్పించి మెప్పు పొందాలనే, అభివద్ధి పనులను పూర్తి చేసి ప్రజల సంతోషాన్ని చూస్తానని అన్నారు. నా లక్ష్యం, నా ఆశయం ఒక్కటేనని, గోదావరి జలాలను పాలేరు కు తీసుకరావడం, గోదావరి నీళ్లతో మీ అందరి కాళ్లు కడగటమే నా లక్ష్యమన్నారు. గోదావరి నీళ్లు వచ్చే వరకు నేను రాజకీయాల్లో ఉంటానని అన్నారు. ప్రజలు వాళ్ళ కాళ్ళ మీద వాళ్ళు నిలబడేలా ఎదగాలనేది నా కోరిక అని అన్నారు. పార్టీలోకి వచ్చిన తరువాత అందరూ మనవాళ్లే అనుకుని పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేస్తానని అన్నారు. కొందరు అధికారాన్ని వాళ్ళ స్వార్థం కోసం, అధికార యంత్రాంగాన్నీ వాడుకొంటున్నారని, అటువంటి వారికి తిలోదకాలు ఇచ్చేటందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. అహంకారం తో చేసే పనులకు కాంగ్రెస్ పార్టీ అడ్డుకట్ట వేస్తుందన్నారు. ఐదు సంవత్సరాలు పదవిలో ఉండి ప్రజలను పీడించుకు తిన్నారని ఆరోపించారు. కార్యకర్తల కు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెల్పి చెప్పారు. . పదవులు ఎవ్వరికీ శాశ్వతం కాదన్నారు. పదవులలో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే మనకు పుట్టగతులు ఉండవనే విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రాంతం ఎవడి జాగీరు కాదన్నారు. నా రాజకీయ జీవితం మొత్తం జిల్లా అభివృద్ధికి అంకితమిస్తాను... ప్రజల కళ్ళలో ఆనందం కోసమే నేను పని చేస్తానని హామినిచ్చారు. ఈ జిల్లా నే కాదు రాష్ట్ర వ్యాప్తంగా నా శక్తీ మేరకు పని చేస్తానని, కచ్చితంగా కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేస్తానని హామినిచ్చారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వం సామాన్యుల అభివృద్ధి అస్త్రం

- గొళ్లపాడు చానల్ పనులు చేద్దామంటే భయమేసింది
- మొండి ధైర్యంతో పనులు ప్రారంభించా
- పనులను అడ్డుకునేందుకు కొందరు కుట్రలు పన్నిన పనులు ఆగలేదు
- ప్రజలను రెచ్చగొట్టారు.. అయినప్పటికి అభివద్ధి ముందర వాళ్ల ఆటలు సాగలేదు
- పని చేయాలనే సంకల్పం నాది.. పనిని చెడగొట్టాలనే తపన ప్రతిపక్షాలది
- మున్నేరుకు వరద వస్తుంటే భయమేస్తుండేది
- మంత్రిగా అవకాశం ఇచ్చిన ప్రజల రుణం తీర్చుకోవడం కోసమే శాశ్వత పరిష్కారం
- ఆత్మీయ సమ్మేళనంలో మనుసులో మాట చెప్పిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



(ఖమ్మంకార్పోరేషన్-విజయంన్యూస్)
బీఆర్ఎస్ ప్రభుత్వం సామాన్యుల అభివృద్ధి అస్త్రమని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. బుధవారం ఖమ్మం నగరంలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గా ఎన్నికైన నాడు నా ముందు ఉన్న పెద్ద సవాల్ గొళ్ళపాడు ఛానల్ 13కిలోమీటర్ల మేర పారుతున్న మురుగు.. దీన్ని చూసినపుడు ఇది చేయగలమా అన్న ప్రశ్న మనసులో ఉండేది.. బాగుచేయడం అంటే అంత ఆశామాషి కాదు.. అక్కడ ప్రజలు నివాసం ఉంటున్నారు.. వాళ్ళను అక్కడ నుండి వారికి ఇతర ప్రాంతాలకు తరలించాలి.. అలా తరలుంచకుండా ఛానల్ ను బాగు చేయకుండా కొన్ని దుష్ట శక్తులు అడ్డుపడ్డారని ఆరోపించారు. పనులు చేయకుండా ప్రజలను రెచ్చకొట్టారు. కానీ ఇక్కడ ప్రజల సహకారంతో ఎమ్మెల్యేగా అయినందుకు ఏదైన చెయ్యాలనే కసి ఉంది. ప్రజల విజ్ఞప్తులు రోజు రోజుకు పెరుగుతున్న క్రమంలో దీన్ని బాగు చేయాలని నిర్ణయించామన్నారు. సరిగ్గా నా పుట్టినరోజు ఏదైన మంచి పని చేయాలని ఉద్దేశంతో.. ఎవరు అడ్డు పడ్డా, ఎవరు విభేదించినా గొళ్ళపాడు ఛానల్ ను అభివృద్ధి చేయాలని తలచి ముందడుగు వేసి.. ఆ రోజు జేసీబీ పెట్టి స్వయంగా నేనే వాసవి గార్డెన్స్ వద్ద మురుగు తొలగించే పనులు ప్రారంభించానని గుర్తు చేశారు. నాటి నుండి ఒక్కో పని చేసుకుంటూ ఇక్కడ ప్రజలను కలిసి ఒప్పించి ఈనాడు ఆఫీస్ దగ్గరికి పంపి వారందరికి ఇళ్ల పట్టాలు ఇచ్చి గృహాలు కట్టుకునెందుకు ప్రభుత్వం తరుపున ఆర్థిక సహాయం కూడా అందించామని తెలిపారు. నేడు అక్కడ వారంతా చాలా సంతోషంగా ఉన్నారు. నేడు అక్కడ అన్ని వసతులు, సౌకర్యాలు కల్పించినం. ఇవాళ అక్కడ గజం 15వేలు ఉందని సంతోషం వ్యక్తం చేశారు. గోళ్లపాడు ఛానల్ మురుగు ను తొలగించడానికి రెండేళ్లు పట్టింది. అనంతరం అక్కడ దాదాపు 10 పార్కులు నిర్మించామని తెలిపారు. మురుగు నుండి ప్రజలకు శాస్వత పరిష్కారం అందించి, ఆహ్లాదం ను పంచినం. ప్రజల ఆస్తులు పెంచామని పేర్కొన్నారు. నేను ఉండను ఇక్కడ అన్న వారు నేడు అక్కడే స్థలాలు కొనుక్కుని ఇళ్లు, అపార్ట్ మెంట్ లు కట్టుకుని గర్వంగా భావిస్తున్నారని తెలిపారు.

## మున్నేరు వస్తుంటే గుండెల్లో రైళ్లు పరిగెట్టేవి :మంత్రి

ఖమ్మం మున్నేరు వరదల వల్ల మున్నేరు పరివాహక ప్రాంత ప్రజలు వర్షాకాలం వేస్తే గుండెల్లో రైళ్లు పరిగెత్తేవని, ఇటీవలే మున్నేరు 33 అడుగుల మేర వచ్చిన వరద వల్ల ప్రజలు ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకుని ఉన్న సమయంలో నేను స్వయంగా పర్యటించి వరద బాధితులను రక్షుంచుకుని శాస్వత పరిష్కారం కోసం ఆర్సీసీ రక్షణ గోడలు నిర్మించాలని ముఖ్యమంత్రి కేసీఅర్ దృష్టికి తీసుకెళ్లగా వారు అభినందించి రూ.690 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. మంజూరు చేసిన వెంటనే అనూహ్యంగా క్యాబినెట్ సమావేశం జరగడంతో మంత్రిగా ఉండటం వల్ల ఆయా నిధులు క్యాబినెట్ లో పెట్టీ మంజూరు చేసుకోగలిగినమన్నారు. అతి త్వరలో కాల్వొడ్డు వద్ద రూ.180 కోట్లతో కేబుల్ బ్రిడ్జి, రూ.690 కోట్లతో 35 అడుగుల ఆర్ సీసీ రక్షణ గోడ నిర్మించి ప్రజలకు ఆహ్లాదం పంచేందుకు మున్నేరు రివర్ పాయింట్ పేరుతో ఆధునీకరించి పార్కులు, వాటర్ బోటింగ్, గ్రీనారీ, ఓపెన్ జిమ్ లు, ఫౌంటేన్ లు, ఇతర అనేక పనులు చేపట్టి ప్రజలకు అందింస్తామని హామినిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సామాన్యుల అభివృద్ధి అస్త్రం. హైద్రాబాద్ లో కేసీఅర్, కేటిఆర్ చేస్తున్న అభివృద్ధి పనులు ఇక్కడ అమలు చేస్తున్నాం. అందులో భాగంగానే కార్పొరేషన్ వ్యాప్తంగా అన్ని డివిజన్ లలో వీడీఎఫ్ టెక్నాలజీతో సీసీ రోడ్స్ వేశామని తెలిపారు. ఇలా అనేక మంచి ఆలోచనలు, అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే ఆలోచన ఉందని పేర్కొన్నారు. ఇవన్నీ సాధ్యం కావాలంటే మళ్ళీ నన్ను గెలిపించాలని మీ అందరినీ కోరుతున్నానని అన్నారు. స్థానిక సీపీఎం కార్పొరేటర్ యల్లంపల్లి వెంకట్రావు అధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో కార్యక్రమంలో విత్తనాభి వృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్ లు పసుమర్తి రాం మోహన్, కమర్తపు మురళీ, వర్తక సంఘం చైర్మన్ చిన్ని కృష్ణారావు, దండా పుల్లయ్య, గరికపాటి వెంకట్రావు, మత్స్య సూర్యం, బోజడ్ల రాంమోహన్, దండా పుల్లయ్య, కొప్పు నరేష్ కుమార్, కన్నం ప్రసన్న కృష్ణ, బెల్లంకొండ దిలీప్ కుమార్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థినులకు ఆదర్శం

# ప్రిన్సిపాల్ ఝాన్సీరాణి

- గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బోయిన ఝాన్సీరాణికి 'డాక్టరేట్'
- అభినందించిన అధ్యాపకులు, విద్యార్థినులు

ఖమ్మం, అక్టోబర్ 4(విజయంన్యూస్):





తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తున్న బోయిన ఝాన్సీరాణి స్టాటిస్టిక్స్ విభాగంలో పిహెచ్డీ పూర్తిచేసి "డాక్టరేట్" సాధించి కళాశాల విద్యార్థినులకు ఆదర్శంగా నిలిచారని ఆ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జెల్లా శ్రీలక్ష్మి అన్నారు. గురుకుల డిగ్రీ కళాశాలలో బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో వైఎస్ ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ... ప్రిన్సిపాల్ ఝాన్సీరాణి "సమ్ ప్రాబ్లమ్స్ ఇన్ ఫోర్ కాస్టింగ్ ఫారెన్ ఎక్స్ఛేంజ్ రేట్స్ త్రో లైనర్ అండ్ నాన్ లైనర్ టైమ్ సిరీస్" అన్న అంశంపైన చేసిన పరిశోధనకు ఉస్మానియా యూనివర్సిటీ స్టాటిస్టిక్స్ విభాగంలో ప్రొఫెసర్ ఎస్ఎ జ్యోతిరాణి ఆధ్వర్యంలో బోయిన ఝాన్సీరాణి డాక్టరేట్ పట్టా పొందారని తెలిపారు. ఝాన్సీరాణి కొత్తగూడెం పట్టణంలో బోయిన సత్యనారాయణ మాలతీ దంపతులకు జన్మించారన్నారు. పాఠశాల విద్యను సింగరేణి కాలరీస్ గర్ల్స్ హై స్కూల్లో, సింగరేణి కాలరీస్ మహిళా డిగ్రీ అండ్ పీజీ కాలేజీలో డిగ్రీ, ఉస్మానియా యూనివర్సిటీలో అప్లైడ్ స్టాటిస్టిక్స్ విభాగంలో పీజీ పూర్తి చేశారన్నారు. డిగ్రీ కళాశాలలో స్టాటిస్టిక్స్ కాంట్రాక్ట్ లెక్చరర్ గా 2004 నుండి 2019 వరకు పనిచేసి, 2019లో తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళ డిగ్రీ కళాశాల ఖమ్మం నందు ప్రభుత్వ స్టాటిస్టిక్స్ లెక్చరర్ గా, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గా బాధ్యతలను నిర్వర్తించారని తెలిపారు. 2022లో ఖమ్మం గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్గా బాధ్యతలు చేపట్టి సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. స్టాటిస్టిక్స్ విభాగంలో యూనివర్సిటీ ర్యాంకులు సాధించడానికి ప్రిన్సిపాల్ ఝాన్సీరాణి ఎంతోమంది విద్యార్థినులకు మార్గదర్శకులుగా నిలిచారన్నారు. డిగ్రీ కళాశాలలో లెక్చరర్ గా, ప్రిన్సిపాల్గా బాధ్యతలు నిర్వర్తిస్తూనే పట్టు విడువని విక్రమార్కునిలా ఉన్నత చదువులైన పీహెచ్డీపై దృష్టి సారించి డాక్టరేట్ పట్టా పొందడాన్ని కళాశాల అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు. విద్యార్థినులు ప్రిన్సిపాల్ ఝాన్సీరాణి మేడంను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు, సిబ్బంది, ప్రిన్సిపాల్ డాక్టర్ బోయిన ఝాన్సీరాణికి అభినందనలు తెలియజేసి, శాలువతో సత్కరించి ఘనంగా సన్మానించారు.

## మహిళా రిజర్వేషన్లు 2024 ఎన్నికల్లోనే అమలు చేయాలి

### ఐద్వా రాష్ట్ర నాయకులు మాచర్ల భారతి, బుగ్గవీటి సరళ డిమాండ్.

### ఛలో డిల్లీకి తరలి వెళ్ళిన ఐద్వా నాయకులు.

(ఖమ్మం-విజయంన్యూస్)




బీజేపీ పాలనలో మహిళల పైన నిత్యం దాడులు, లైంగిక వేధింపులు, హింస పెరిగిందని, మణిపూర్ మారణకాండ నుంచి ప్రజల దృష్టిని మరల్చి రానున్న ఎన్నికలలో లబ్ది పొందేందుకు బిజెపి ప్రభుత్వం మహిళల పైన కపట ప్రేమ చూపిస్తూ మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకొచ్చిందని, కాలయాపన చేయకుండా మహిళా రిజర్వేషన్లు 2024 ఎన్నికల్లో అమలు చేయాలని ఐద్వా ఖమ్మం జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మహిళా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఐద్వా ఆధ్వర్యంలో అక్టోబర్ 5 గురువారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద చేపట్టిన భారీ నిరసన ర్యాలీలో పాల్గొనటానికి ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఐద్వా నాయకులు తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా మాచర్ల భారతి, బుగ్గవీటి సరళ మాట్లాడుతూ బిజెపి పాలన నుంచి మహిళలను, దేశాన్ని రక్షించుకోవాలని, మోడీ పాలనలో మహిళల స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు, బతుకుదెరువు పైన ముందు ఎన్నడు లేని రీతిలో దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలు ఏం మాట్లాడాలి, ఏ ఆహారం తినాలి, ఏ బట్ట కట్టాలన్నది బిజెపి నాయకులు శాసిస్తున్నారని, మరోపక్క నిత్యవసర వస్తువులు, గ్యాస్, పెట్రోల్ డీజిల్ ధరలను పెంచి పేద ప్రజల పైన భారాలు మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి మతోన్మాద అరాచక పాలనకు వ్యతిరేకంగా మహిళలందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు బండి పద్మ, జిల్లా నాయకులు మెరుగు రమణ, షేక్ మేహారూనీసా బేగం, పయ్యావుల ప్రభావతి, పత్తిపాక నాగసులోచన, గుడిమెట్ల రజిత, బాగం అజిత, పెండ్యాల సుమతి, కత్తుల అమరావతి, షేక్ షైనాబి, జాజిరి జ్యోతి, సైయ్యద్ నూర్జహాన్, గోడేటి రాజేశ్వరీలతో పాటు మొత్తం 54 మంది ఐద్వా నాయకులు ఛలో డిల్లీ కి బయలు దేరి వెళ్లారు.

# దోపిడీకి నిలువుటద్దం కాంగ్రెస్ పార్టీ

- ప్రజలను మోసం చేయడం తప్పు..ఏం తెలుసు వాళ్లకు
- ఫ్రీ స్కామ్..ఫ్రీ స్టంగ్ తప్ప ఏం మిగిలింది
- కాంగ్రెస్ ప్రభుత్వంలో అసలు కరెంట్ ఉండేనా
- కాలిపోయిన మోటార్ లతో రైతుల అరిగోస మర్చిపోదామా
- పేద కుటుంబానికి పెద్ద దిక్కు కేసీఆర్
- రఘునాథపాలెం అభివృద్ధిలో నెంబర్ వన్ గా మారింది
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



**(రఘునాథపాలెం-విజయంన్యూస్)**

ఖమ్మం నియోజకవర్గం రఘునాధపాలెం మండలం గణేశ్వరం, వేపకుంట్ల గ్రామాల్లో రూ. 1.58 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభించారు. వేపకుంట్ల గ్రామంలో రూ. 1కోటితో చేపట్టిన పలు అభివృద్ధి పనులు, నూతనంగా ఏర్పాటు చేసిన హై-మాస్ట్ లైట్స్ ను ప్రారంభోత్సవం చేశారు. గణేశ్వరం గ్రామంలో రూ. 58 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్స్ నిర్మాణ పనులు, నూతనంగా ఏర్పాటు చేసిన హై-మాస్ట్ లైట్స్ ను ప్రారంభోత్సవం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రభుత్వం అందిస్తున్న బతుకమ్మ చీరలు, స్పోర్ట్స్ కిట్స్ ను పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ వాతావరణం అర్బన్ వాతావరణం కలగలిపిన మండలం రఘునాథపాలెం మండలం. మండలంలో ని ప్రతి గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆసరా పెన్షన్లు, రైతు బంధు, రైతు భీమా, %దీజ% బంధు, దళిత బంధు, రైతులకు వ్యవసాయ కోసం ఉచిత విద్యుత్, కళ్యాణ లక్ష్మీ/షాది ముభారక్, అంగన్వాడీ నుండి పౌష్ఠిక ఆహారం.. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం, మగ బిడ్డ పుడితే రూ. 12వేలు, ఆడ బిడ్డపుడితే రూ. 13వేలు, ప్రసవం తరువాత కేసీఆర్ కిట్ ఇలా ప్రతి నిత్యం కేసీఆర్ గారు పేద కుటుంబానికి పెద్ద అదిక్కులా ఉన్నాడని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణ లక్ష్మీ/షాది ముభారక్ చెక్కులను నేనే స్వయంగా ఇంటింటికీ వచ్చి చెక్కులు ఇచ్చామని తెలిపారు. పోడు వ్యవసాయం చేసుకుంటున్న వారి భూములకు పట్టాలు పంపిణి చేసిన ఘనత సీఎం కేసీఆర్ దేనని అన్నారు. ఇక్కడకే కలెక్టరేట్ తీసుకువచ్చినం. మండలంలోని పలు గ్రామాలకు అనుసంధానంగా ఉంది కలెక్టరేట్. తద్వారా మన ఆస్తుల విలువలు గణనీయంగా పెరిగాయి. ఐదు సంవత్సరాల క్రితం ఇక్కడ భూముల విలువ ఎంత ఉంది.. నేడు ఎంత ఉంది. ఎకరం రూ. 20 లక్షల నుండి నేడు రూ. 2.50 కోట్లకు పలుకుతుంది. ఇంత ధరలు అందుకు పెరిగాయంటే.. ఎలా పెరిగినయ్.. ఉరికనే పెరిగాయా..? బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం అభివృద్ధి చేయకుండా నే ధరలు పెరిగాయా ప్రజలు ఆలోచించాలని కోరారు. కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రైతులకు కేవలం 3 గంటల విద్యుత్ చాలు అంటాడు.. కోమటిరెడ్డి ఏమో 8గంటలు చాలు అంటాడు.. మీకెందుకు కడుపు నొప్పి అని విమర్శించారు. రైతుల కు ఏమి చేయాలో కేసీఆర్ కి తెల్వదా..అందుకే రైతులకు కావాల్సిన ఉచిత కరెంట్ అందిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అసలు కరెంట్ ఉండేనా.. ఉన్నదా అసలు. కాలిపోయిన మోటార్ లతో రైతుల అరిగోస మర్చిపోదామా. మీరు రైతులను పెట్టిన ఇబ్బందులు ఇంకా కళ్ళ ముందే కదలాడుతూన్నాయని గుర్తు చేశారు. రైతులకు కనీసం వ్యవసాయానికి కావాల్సిన పరికరాలు ఇస్తిరా.. రైతుల ఆత్మహత్యలు గుర్తున్నాయా.. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుల ఆత్మ హత్యలు ఎన్ని జరిగాయో లెక్క తియమంటావా..? అని ప్రశ్నించారు. ఎరువుల కోసం విత్తనాల కోసం ఎంత గోస పడినం. విత్తనాల లారీలు వేస్తే రైతుల పై లాఠీ ఛార్జీలు చేసిన ఘటనలు మర్చిపోదామా..? మీ ప్రభుత్వ హయాం లో మీరు ఇచ్చిన పెన్షన్ ఎంత..? కేవలం రూ. 200 ఇచ్చారని విమర్శించారు. ఇక్కడ పేదలకు సీఎం కేసీఆర్ రూ. 2 వేల పెన్షన్ లు ఇస్తుంటే కాంగ్రెస్ రూ. 4 వేలు ఇస్తాం అని గొప్పలు చెబుతుందని, దమ్ముంటే మీరు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఇచ్చి నిరూపించుకోవాలని సూచించారు. అక్కడ ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. ప్రజలను మోసం చేయడం తప్పు మీకు ఎం చేతనైతది.. అధికారంలోకి రావాలనే ఒకే కోరిక తప్ప ప్రజలపై, రైతుల పై మీకేమైనా బాధ్యత ఉందా..? వారి సంక్షేమం పట్ల మీకేం చిత్తశుద్ధి ఉందన్నారు. కరెంట్ కోతలకు, స్కాంలకు, దౌర్జన్యాలకు, ప్రజా సొమ్ము దోపిడీకి నిలువుటద్దం కాంగ్రెస్ పార్టీ అని ఆరోపించారు. కేసీఆర్ చెప్పినవన్నీ చేసి చూపించారు. రేపు కేసీఆర్ గారి 16వ తేదీన వరంగల్ సభలో ప్రకటించే పథకాలకు ప్రతిపక్షాల కాళ్ళ కింద భూ ప్రకంపనలు వస్తాయన్నారు. మీ కళ్ళు బైర్లు కమ్మాతాయి. ఇప్పటికే అనేక పథకాలు అందిస్తున్న కేసీఆర్ గారు ప్రతి ఒక్క పథకం నిర్విరామంగా కొనసాగిస్తున్నారు. రేపు ప్రకటించేవి కూడా అంతే నిబద్ధతతో అమలు చేస్తారని అన్నారు. మీరందరు మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వం ను ఆశీర్వదించాలని కోరుకుంటున్న. బీఆర్ఎస్ ప్రభుత్వం ను గెలిపించుకోవడం ద్వారా మన భవిష్యత్ కు బాటలు పడతాయన్నారు.

# తెలంగాణలోనే అభివృద్ధి గుమ్మంగా ఖమ్మం..

(మొదటిపేజీ తరువాయి..)

రోడ్లు, 22వ డివిజన్ పాకబండ, గణేష్ గుడి వద్ద రూ. 12లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. రూ. 20 లక్షల సుడా నిధులతో నిర్మించిన సీసీ రోడ్స్, 23వ డివిజన్ ఎస్పీ ఆఫీస్ రోడ్ వద్ద 15వ ఆర్థిక ప్రణాళిక నిధులు రూ. 37లక్షలతో నిర్మించిన పాకబండ పార్క్ ను ఆయన ప్రారంభించారు. రూ. 20 లక్షల ఎల్ఆర్ఎస్ నిధులతో నిర్మించనున్న సిసి రోడ్లు, 34వ డివిజన్ రంగనాయకుల గుట్ట వద్ద ఎస్డీఎఫ్ నిధులు రూ. 70 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్లు %ఆ% డ్రైయిన్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేసి, రూ. 20 లక్షల సుడా నిధులతో నిర్మించిన సీసీ రోడ్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖమ్మం నగరంలో దాదాపు అన్ని రోడ్లు, కాల్వలు పూర్తి చేయడం జరిగిందని, ఇంకా మిగిలి ఉన్న అరకొర పనులు, కొనసాగుతున్న డ్రైన్ నిర్మాణ పనులు కూడా పూర్తి చేస్తామని అన్నారు. ఖమ్మం వన్ టౌన్, టూ టౌన్, త్రీ టౌన్ , ఖానాపురం హవేలీ అన్ని ప్రాంతాల్లో సమానంగా అభివృద్ధి చేసుకున్నామన్నారు. అన్ని ప్రాంతాల్లో సీసీ రోడ్స్, అంతర్గత సీసీ డ్రైన్స్, ప్రధాన రోడ్ల విస్తరణ, సెంట్రల్ లైటింగ్, సెంట్రల్ డివైడర్ లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కొత్తగా అన్ని ప్రాంతాల్లో కొత్త పార్కులు, ఉన్న పాత పార్కుల అభివృద్ధి చేసి అందులో అన్ని మౌళిక సదుపాయాలు, ఓపెన్ జిమ్ లతో పాటు అన్ని వసతులు సమకూర్చామన్నారు. అస్తవ్యస్తంగా ఉన్న నగరాన్ని అద్భుతంగా తీర్చిదిద్దామని మంత్రి అన్నారు. ఖమ్మం నగరాభివృద్ధి కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు, ప్రజా అవసరాల కోసం అన్ని పనులు చేయడం జరిగినట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే గా ఎన్నికైన నాటి నుండి ఒక ప్రణాళిక ప్రకారం ఒక్కో పని చేస్తు అవసరమైన నిధులు ప్రభుత్వం నుండి తీసుకొస్తూ ఆయా పనులు పూర్తి చేశామన్నారు. గజ్వేల్, సిరిసిల్ల, సిద్దిపేట నియోజకవర్గాలతో ఖమ్మం పోటీ పడుతున్నట్లు, అభివృద్ధిలో ఇంకా పోటీపడనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఒకప్పుడు అభివృద్ధి క్రమ వరుసలో చిట్ట చివర ఉన్న ఖమ్మం నేడు అగ్ర వరుసలో నిలిపామని, అనేక జిల్లాలు, అనేక మున్సిపాలిటీ లు ఖమ్మం ను ఆదర్శంగా తీసుకుంటున్నాయని మంత్రి తెలిపారు. ఇక్కడ జరిగిన అభివృద్ధిని పక్క రాష్ట్రాల నియోజకవర్గాలు కూడా అచరిస్తున్నయని అంతటి ప్రగతి అతి తక్కువ కాలంలో జరిగింది అనడంలో అతిశయోక్తి లేదన్నారు. ఖమ్మం నగరాభివృద్ధిలో భాగంగా అన్ని ప్రాంతాల్లో అద్భుతమైన పార్కుల నిర్మాణం కోసం ప్రత్యేక కృషి చేసిన మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి మ్యాన్ ఆఫ్ ది పార్క్స్ గా మంచి పేరు సాధించారని అన్నారు. హైద్రాబాద్ తరువాత ఉన్న వరంగల్, కరీంనగర్ మున్సిపాలిటీ లను పక్కకు నెట్టి హైద్రాబాద్ తరువాత రెండవ స్థానం ఖమ్మం మున్సిపాలిటీ అద్భుత ప్రగతితో సాధించిందన్నారు. రానున్న రోజుల్లో ఖమ్మం ను రాష్ట్రానికే రోల్ మోడల్ గా నిలిపేందుకు నా బాధ్యతగా పని చేస్తానని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమాల్లో నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, ఇఇ కృష్ణ లాల్, కార్పొరేటర్ లు కర్నాటి కృష్ణ, గోళ్ళ చంద్రకళ వెంకట్, మక్బూల్, పల్లా రోజ్ లీన, రుద్రగాని శ్రీదేవి, తోట ఉమా వీరభద్రం, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ చీరల పంపిణీ చేసిన కుసుమంచి ఎంపీపీ

**(కూసుమంచి-విజయంన్యూస్)**

దసరా పండుగ సందర్భంగా మహిళలను గౌరవించుకుని ఆడబిడ్డకు చీరేను అందించిన ఏకైక ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు మాత్రమేనని కూసుమంచి ఎంపీపీ బానోతు శ్రీనివాస్ నాయక్ అన్నారు. బుధవారం కూసు మంచి మండలంలోని తహసిల్దార్ కార్యాలయం ఆవరణ ములో బతుకమ్మ చీరలను కూసుమంచి ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్, తహసిల్దార్ సంపత్ కుమార్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాలను గౌరవించుకోవాలనే ఉద్దేశ్యంతో ఆయా పండుగలకు ఆ మత ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి సర్పంచ్ చెన్నా మోహన్, ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు డీలర్లు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు